RNI-TELTEL/2017/72695

16 జూన్ 2023

శుభ

# తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :101

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కేసీఆర్ పుట్టకుంటే తెలంగాణ ఉద్యమం పుట్టేది కాదు

**సిద్దిపేటను చూసి అసూయపడేలా హరీశ్ రావు అభివృద్ధి చేస్తున్నారన్న కేటీఆర్**

**అందరికీ ఏ ప్రభుత్వమూ సర్కారు ఉద్యోగాలు ఇవ్వలేదని వ్యాఖ్య**

**కేసీఆర్ కు హ్యాట్రిక్ గెలుపు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సిద్దిపేటలో మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రం సమీపంలోని నాగులబండలో రూ.63 కోట్ల వ్యయంతో నిర్మించిన ఐటీ హబ్‌ను మంత్రి హరీష్ రావుతో కలిసి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ టవర్ ప్రారంభోత్సవ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సిద్దిపేటను చూసి అసూయపడేలా మంత్రి హరీష్ రావు అభివృద్ధి చేస్తున్నారన్నారు. తెలంగాణ మోడల్ అంటే సమగ్ర సమీకృత సమతుల్య సమ్మిళిత అభివృద్ధి అని ఆయన వ్యాఖ్యానించారు. ఓ వైపు పంచాయతీ అవార్డులు.. మరోవైపు పట్టణ ప్రగతి అవార్డులు జాతీయ స్థాయిలో మనకు వస్తున్నాయని ఆయన వెల్లడించారు. చాలా మంది సిద్దిపేట మీద ప్రత్యేక ప్రేమ ఎందుకు అని అడుగుతున్నారని, ఉద్యమ నాయకుణ్ణి అందించిన జిల్లా సిద్దిపేట గడ్డ అని ఆయన అన్నారు. సిద్దిపేట లో కేసీఆర్ పుట్టకుంటే తెలంగాణ ఉద్యమం పుట్టేదా..వచ్చేదా అని ఆయన వ్యాఖ్యానించారు. నేను సిరిసిల్ల కి వెళ్ళేటప్పుడు సిద్దిపేట కి వచ్చినప్పుడు మా బావకి ఫోన్ చేసి మళ్ళీ కొత్తది ఏం కట్టినవ్ అని అడుతానని, అలా సిద్దిపేటని అభివృద్ధి చేస్తున్నాడు హరీష్ రావు అని ఆయన అభినందించారు. సిద్దిపేట స్ఫూర్తితో ప్రతి జిల్లాలో స్వచ్ఛబడి ఏర్పాటు చేస్తామన్నారు. 1980లో సిద్దిపేట అభివృద్ధి మొదలైందని, దళిత బంధు కొత్త పథకం అని అంటున్నారు సిద్దిపేటలో ఆనాడే దళిత చైతన్య జ్యోతి అని కేసీఆర్ పెట్టారన్నారు. మిషన్ భగీరథకు పునాది

వివరాలు 2లో..



## 18 తర్వాత రుతుపవనాల్లో మరింత పురోగతి

- ఇప్పటి వరకు పెద్దగా లేని పురోగతి
- దేశంలోని చాలా రాష్ట్రాలకు చేరుకోని రుతుపవనాలు
- జూన్ 1 నుంచి చూస్తే చాలా ప్రాంతాల్లో వర్షపాతంలో లోటు
- 18 తర్వాత నుంచి విస్తరిస్తాయంటున్న వాతావరణ శాఖ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నైరుతి రుతువప నాలు జూన్ 8న కేరళను తాకి, వారం గడుస్తున్న ప్పటికీ పెద్దగా వర్షాల్లేవు. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురు స్తున్నప్పటికీ, అది బిపర్ జాయ్ తుపాను ప్రభావం గా నిపుణులు భావిస్తున్నారు. రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని, విస్తరణ నిదానంగా ఉంటుందని నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఇప్పటి వరకు అయితే

వివరాలు 2లో..

## దక్షిణాదిపై గురి పెట్టిన బీజేపీ.. తమిళనాడు నుంచి పోటీకి మోదీ రెడీ!



- వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ
- గత పర్యాయం వారణాసి నుంచి పోటీ చేసి యూపీలో హవా చూపెట్టిన మోదీ
- మదురై నుంచి నిర్మలా సీతారామన్ ను పోటీకి దింపే యోచనలో పార్టీ

వివరాలు 2లో..

## టాలీవుడ్‌లో అటెన్షన్

**నిర్మాత కేపీ చౌదరి ఫోన్లో డ్రగ్స్ కస్టమర్ల డేటా**

**4 ఫోన్లలో సినీ తారలు, పెద్దల కాంటాక్ట్స్?**

**ఒక్కో డ్రగ్ కు ఒక్కో కోడ్ క్రియేట్ చేసిన చౌదరి**

**వాట్సాప్, ఇన్ స్టాలోనూ సెలబ్రిటీల గుట్టు?**

**7 రోజుల కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్**

**కస్టమర్లకు నోటీసులు ఇవ్వనున్న పోలీసులు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టాలీవుడ్ లో డ్రగ్స్ కేసు టెన్షన్ మొదలైంది. కబాలి సినిమా నిర్మాత కేపీ చౌదరి అరెస్టుతో సినీ తారలు ఆందోళన చెందుతున్నారు. చౌదరికి నైజీరియన్స్,గోవా,హైదరాబాద్ డ్రగ్స్ పెడ్లర్లతో ఉన్న లింకులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. చౌదరికి చెందిన నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనంచేసుకున్న పోలీసులు కాల్ డేటా, వాట్సాప్ చాట్స్, ఇన్ స్టా అకౌంట్లపై దృష్టి పెట్టారు. ఈ కేసులో సినీ సెలబ్రిటీలు ఉన్నారని భావిస్తున్న పోలీసులు చౌదరి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు చౌదరిని ఏడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ రాజేంద్రనగర్ కోర్టులో పోలీసులు ఇవాళ పిటిషన్ వేశారు. చౌదరి డ్రగ్స్ నెట్‌వర్క్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సెలబ్రిటిలు, వ్యాపారవేత్తలు, డ్రగ్స్ పెడ్లర్లు, ఏజెంట్లు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**గోవా పబ్ అడ్డాగా ప్రొడ్యూసర్ డ్రగ్స్ దందా**

వివరాలు 2లో..

## ప్రొఫెసర్ హరగోపాల్ పై దేశ ద్రోహం కేసు నమోదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రొఫెసర్ హరగోపాల్ పై దేశ ద్రోహం కేసు నమోదయింది. 2002 ఆగస్టు 19న ములుగు జిల్లా తాడ్వాయి పీఎస్ లో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం యూఏపీఏ కింద కేసు నమోదు చేశారు. యూఏపీఏ , ఆర్మ్స్ యాక్ట్ తో పాటు 10 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

వివరాలు 2లో..

## తీరం తాకిన బిపర్‌జాయ్

**భీకరమైన గాలులు, కుండపోత వర్షాలు**



- అరేబియా సముద్రంలో అత్యంత తీవ్ర తుపానుగా బలపడిన బిపోర్ జోయ్
- పాకిస్థాన్ లోని కరాచీ, గుజరాత్ లోని మాండ్వీ మధ్య తీరం దాటుతోన్న తుపాను
- తీరం దాటే ప్రక్రియ ఈ అర్ధరాత్రి వరకు కొనసాగుతుందన్న ఐఎండీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బిపర్‌జాయ్ తుఫాను గుజరాత్ తీరాన్ని తాకింది. కచ్ తీర ప్రాంతంలోని కోట్ లఖ్‌పత్ సమీపంలో తుఫాన్ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ( ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో గుజరాత్‌లోని తీర ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. గుజరాత్ తీరం వెంబడి దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. తుఫాను తీరం దాటేందుకు దాదాపు 6 గంటల సమయం పడుతుందని

వివరాలు 2లో..

## దేశంలో మార్పు మహారాష్ట్రతోనే మొదలవుతోంది

- మహారాష్ట్రలోని నాగపూర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ఏర్పాటు
- ప్రారంభించిన సీఎం కేసీఆర్
- రైతులు, యువతకే పార్టీలో ప్రాధాన్యం అని స్పష్టీకరణ
- మహారాష్ట్రలో బీఆర్ఎస్ సుడిగాలి వేగంతో దూసుకెళుతోందని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో మార్పు మహారాష్ట్రతోనే మొదలవుతోంద న్నారు సీఎం కేసీఆర్. నాగపూర్ లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కేసీఆర్.. మహారాష్ట్రను బీఆర్ఎస్ మార్చేస్తుందన్నారు. మహారాష్ట్రలో తెలంగాణ మోడల్ అమలు చేస్తామని కేసీఆర్ అన్నారు. మహరాష్ట్రలో తెలంగాణ మోడల్ అమలు చేసి మధ్యప్రదేశ్ వెళ్తామన్నారు. మధ్యప్రదేశ్ వాళ్లు తనను రమ్మంటున్నారని కేసీఆర్ చెప్పారు. మహారాష్ట్రలో పరిస్థితులు ఇకనైనా మారాలన్నారు. ఆలోచన విధానంలో మార్పుండనంత వరకు దేశంలో మార్పుండదన్నారు. దేశ రాజకీయాల్లో మార్పుకోసం వచ్చిందే బీఆర్ఎస్ అని అన్నారు.

వివరాలు 2లో..

## హైదరాబాదులో నకిలీ లేడీ కానిస్టేబుల్ అరెస్ట్

- తాను ఏఆర్ కానిస్టేబుల్ నని చెప్పుకుంటున్న యువతి
- అశ్విని అనే పేరుతో ఐడీ కార్డు
- ఉద్యోగం ఇప్పిస్తానని నాయక్ అనే వ్యక్తి నుంచి రూ.30 వేలు వసూలు
- ఉద్యోగం రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించిన నాయక్
- మాయలాడి గుట్టురట్టు చేసిన పోలీసులు



వివరాలు 2లో..

## కేసీఆర్ కరోనాను మించినవైరస్

**సీఎం కేసీఆర్ ను వైరస్ తో పోల్చిన షర్మిల**

- కేసీఆర్ ను మించిన వైరస్ ఇంకేదీ రాదని విమర్శలు
- నిమ్స్ విస్తరణకు కొబ్బరికాయ కొట్టిన కేసీఆర్ గత శంకుస్థాపనల సంగతి చెప్పాలని డిమాండ్



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ నేతలపై రెండో రోజూ ఐటీ సోదాలు

- ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని టార్గెట్ చేసిన ఐటీ
- దాడుల్లో 70 మందితో కూడిన అధికారుల బృందం
- రాజకీయ దురుద్దేశంతోనే సోదాలు చేస్తున్నారన్న నేతలు

వివరాలు 2లో..

INCOME TAX DEPARTMENT

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
16 జూన్ 2023
www.subhatelangana.in



# దేశంలో మార్పు మహారాష్ట్రతోనే మొదలవుతోంది

- మొదటి పేజి తరువాయి

మంచిగ పనిచేసేటోళ్లకకే ప్రజలు అధికారమిస్తారని కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలవడే పార్టీల ముఖ్య లక్ష్యం అయిపోయిందని..లక్ష్యం లేని సమాజం, లక్ష్యం లేని దేశం ఎటుపోతయని ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఎన్నో నదులున్నా వ్యవసాయానికి నీళ్లు లేవని.. ఢిల్లీలోనూ సరిపడా నీళ్లు లేకపోవడం దారుణమన్నారు. దేశంలో ఉన్న నీటి వనరులు పూర్తిగా వాడుకోవడం లేదన్నారు కేసీఆర్. సరిగా నీటిని వాడుకుంటే ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వొచ్చని తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లైనా ప్రజలు కూడు గుడ్డ కోసం కొట్లాడుతున్నారని..ఆదివాసీలు తమ హక్కుల కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలని ప్రశ్నించారు. గంగా యమున డెల్టాలో ఉన్న ఢిల్లీని చూస్తే బాధేస్తోందన్నారు. దేశంలో 48 శాతం మాత్రమే రైతులున్నారని.. దేశంలో సరిపడా కరెంట్ ఉన్నా ఎందుకివ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తే 60 శాతం మందికి ఉపాధి వస్తుందన్నారు

తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని కేసీఆర్ అన్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని.. రైతు ఎలా చనిపోయిన రైతుబీమా ఇస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ఉచితంగా కరెంటు,నీళ్లు ఇస్తున్నామని.. మిషన్ భగరథతో ఇంటింటికి నల్లా నీళ్లిస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణలో పండిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర బడ్జెట్ 10లక్షల కోట్లకు చేరాలన్న కేసీఆర్.. అన్నం పెట్టే రైతులు చట్టాలు చేయలేరా? అని ప్రశ్నించారు. అమెరికాలో నల్ల జాతీయుడిని అధ్యక్షుడిని చేశారని.. భారత్ లో నూ నిమ్న వర్గాల్లో ఆనంద చూడాలన్నారు కేసీఆర్. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రలోని నాగపూర్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ రాజకీయాల్లో మార్పులకు మహారాష్ట్ర నుంచే శ్రీకారం చుడతామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ గురించి చర్చించుకుంటున్నారని, మహారాష్ట్రలో అయితే బీఆర్ఎస్ సుడిగాలి వేగంతో దూసుకెళుతోందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కమిటీల్లో ఇప్పటివరకు లక్షల మంది చేరారని, అయితే ఎవరికి పడితే వారికి పార్టీలో చోటివ్వబోమని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతులకు, యువతకే తమ ప్రాధాన్యత అని వివరించారు. దేశంలో మార్పు కోసం బీఆర్ఎస్ ఒక మిషన్ లా పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే ముంబయి, నాందేడ్ వంటి నగరాల్లోనూ బీఆర్ఎస్ కార్యాలయాలు ప్రారంభిస్తామన, మరింత జోరు పెంచుతామని కేసీఆర్ వెల్లడించారు.

# టాలీవుడ్‌లో అటెన్షన్

- మొదటి పేజి తరువాయి

కేపీ చౌదరి.. కబాలి సినిమాకు ప్రొడ్యూసర్‌గా, సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు, అర్జున్ సురవరం సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా వ్యవహరించాడు. అదే సమయంలో ఇండస్ట్రీలోని సెలబ్రిటీలు, డైరెక్టర్లతో సంబంధాలు ఏర్పడ్డాయి. దీంతో పాటు జూనియర్ ఆర్టిస్టులు, ఫిల్మ్ ఇండస్ట్రీలోని వర్కర్స్‌తో కూడా కేపీ చౌదరికి కాంటాక్ట్ ఉన్నాయి. షూటింగ్స్ నేపథ్యంలో గోవాకు వెళ్లిన సమయంలోనే అక్కడ ఓ పబ్ ప్లాన్ చేసుకున్నాడు. డ్రగ్స్‌కు డిమాండ్ ఉండడం గమనించి సప్లయ్ చేసేందుకు స్కెచ్ వేశాడు. నైజీరియన్స్ వద్ద కొకైన్ కొనుగోలు చేసేవాడు. తన పబ్‌కి వచ్చే కస్టమర్స్‌తో పాటు హైదరాబాద్‌లోని డ్రగ్ పెడ్లర్లకు, ఏజెంట్లకు పెద్ద మొత్తంలో కొకైన్ సప్లయ్ చేసేవాడు.

**4 సెల్‌ఫోన్స్‌లో సెలబ్రిటీల గుట్టు**

గోవాలో పబ్ నిర్వహిస్తూ టాలీవుడ్ సెలబ్రిటీలతో ఈవెంట్స్,స్పెషల్ ప్యాకేజీలతో పార్టీలు నిర్వహించాడు. ఇలా గత రెండేండ్లుగా భారీ ఈవెంట్స్ చేసి పెద్ద మొత్తంలో సంపాదించాడు. నైజీరియన్ గ్యాబ్రియల్‌తో కలిసి కొకైన్ సప్లయ్ చేశాడు. రెగ్యులర్ కస్టమర్లు, ఏజెంట్స్‌తో స్పెషల్ వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేశాడు. ఒక్కో డ్రగ్‌కు ఒక్కో కోడ్ క్రియేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కస్టమర్లు ఆర్డర్ చేసిన డ్రగ్‌ను కొరియర్స్ లేదా లోకల్ పెడ్లర్స్ ద్వారా అందించేవాడు. నాలుగు ఫోన్స్‌లో వారి కాంటాక్ట్స్ ఉన్నాయి. ఒక్కో ఫోన్‌తో వివిధ రంగాలకు చెందిన వారితో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్‌మీడియా యాప్స్‌తో డ్రగ్స్ ఆర్డర్స్ తీసుకునేవాడని పోలీసులు చెబుతున్నారు.

వాట్సాప్,ఇన్‌స్టా చాటింగ్‌లో డ్రగ్స్ చిట్టా రెగ్యులర్ కస్టమర్లు వారికి అవసరమైన డ్రగ్స్‌ను ఎప్పటికప్పుడు కేపీ చౌదరి సప్లయ్ చేసేవాడు. ఆయనను అరెస్ట్ చేసిన వెంటనే నాలుగు ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు నంబర్స్ ఆధారంగా కాల్‌డేటా సేకరించారు. డ్రగ్ కస్టమర్లకు సంబంధించిన లిస్ట్ ప్రిపేర్ చేస్తున్నారు. వాట్సాప్ చాటింగ్‌లో కాంటాక్ట్స్‌ను సేకరించారు. ఇందులో టాలీవుడ్‌కు చెందిన సెలబ్రిటీలు, వర్కర్స్, ఫ్రెండ్స్ ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే డిలీట్ చేసిన వాట్సాప్ చాటింగ్‌ను రిట్రీవ్ చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. డ్రగ్స్ నెట్‌వర్క్‌లో సెలబ్రిటీల కాంటాక్ట్స్ ఆధారంగా కస్టమర్లను గుర్తించి నోటీసులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ నేతలపై రెండో రోజూ ఐటీ సోదాలు

హైదరాబాద్ : హైదరాబాద్ లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో రెండో రోజు కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. కొత్తపేట్ గ్రీన్ హిల్స్ కాలనీ లోని శేఖర్ రెడ్డి నివాసం, మర్రి జనార్దన్ రెడ్డికి చెందిన జేసీ బ్రదర్స్ షోరూమ్స్‌తో పాటు అమీర్‌పేట్‌లోని కార్పొరేట్ ఆఫీసు, జేసీ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేసీ బ్రదర్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మర్రి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, కొత్తూరు పైపుల కంపెనీ కార్యాలయాలను ఐటీ అధికారులు జల్లెడ పడుతున్నారు. ఏక కాలంలో ఒడిశా, ఢిల్లీకి చెందిన 70 మందితో కూడిన ఐటీ అధికారుల బృందం సోదాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భార్య వనితా రెడ్డిని ఐటీ అధికారులు బ్యాంకుకు తీసుకెళ్లి లాకర్లు ఓపెన్ చేయించారని సమాచారం. శేఖర్ రెడ్డి పలు రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడి పెట్టినట్టుగా ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. మరోవైపు ఐటి సోదాలపై బీఆర్ఎస్ శ్రేణులు మండి పడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీని నైతికంగా దెబ్బతీసేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఐటీ సోదాలు చేయిస్తోందంటూ నేతలు ఆరోపిస్తున్నారు. తన వ్యాపారాలన్నీ తెల్లకాగితం వంటివని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే ఐటీ సోదాలు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ప్రొఫెసర్ హరగోపాల్ పై దేశ ద్రోహం కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి

హరగోపాల్ తో పాటు 152 మందిపై కేసు నమోదు చేశారు పోలీసులు. మావోయిస్టు పుస్తకాల్లో హరగోపాల్ పేరుందని కేసు నమోదు చేశారు. ప్రజాప్రతినిధులపై దాడికి కుట్ర చేశారని ఆరోపించారు. పీపుల్స్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ (పీడీఎం) అధ్యక్షుడు చంద్రమౌళి బెయిల్ పిటిషన్ సందర్భంగా పోలీసులు ఈ కేసు వివరాలు బయటపెట్టారు. తనపై దేశ ద్రోహం కేసు పెట్టడంపై స్పందించారు ప్రొఫెసర్ హరగోపాల్.తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లాంటి సందర్భాల్లో ఇలాంటి కేసులు పెట్టడం దురదృష్టకరమన్నారు. దేశద్రోహం , రాజద్రోహం కేసులు పెట్టొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. తనపై పెట్టిన దేశద్రోహం కేసు చెల్లదని హరగోపాల్ అన్నారు. 152 మందిపై కేసులు పెట్టడం కరెక్ట్ కాదన్నారు. చనిపోయిన వారిపై కూడా కేసులు పెట్టారని ఆరోపించారు. యూఏపీఏ చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండాల్సింది కాదన్నారు. దీనిపై లీగల్ గా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మావోయిస్టులకు తమ మద్దతు అవసరం లేదన్నారు. ఎక్కడో పేరుందని ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. దీనిపై తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. యూఏపీఏ చట్టాన్ని ఎత్తేయాలన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పై దేశద్రోహం కేసు పెట్టడంపై ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. విద్యావేత్తలపై దేశద్రోహం కేసు పెట్టడం సరైంది కాదన్నారు. హరగోపాల్ లాంటి వ్యక్తులను యూఏపీఏ కేసుల్లో ఇరికించడం వెనుక కుట్ర ఉందన్నారు.

# కేసీఆర్ కరోనాను మించినవైరస్

హైదరాబాద్ : వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల సీఎం కేసీఆర్ సోషల్ మీడియా వేదికగా విమర్శనాస్త్రాలు సంధించారు. సీఎం కేసీఆర్ ను అత్యంత ప్రమాదకర వైరస్ తో పోల్చారు. కరోనాను మించిన వైరస్ లు వస్తాయని జోస్యం చెప్పే దొరా... తెలంగాణ సమాజాన్ని పట్టి పీడించే మీకంటే పెద్ద వైరస్ ఏదీ రాదులే అని వ్యంగ్యం ప్రదర్శించారు. మీ దరిద్రపు పాలనే తెలంగాణ ప్రజలను పట్టిపీడించే అతి పెద్ద వైరస్ అని అభివర్ణించారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేయడానికి, ప్రజలను అప్పులపాలు చేయడానికి పుట్టిన వైరస్ మీరు అంటూ కేసీఆర్ ను విమర్శించారు. కరోనాతో పోరాడి నిలిచామేమో కానీ, ఈ బీఆర్ఎస్ వైరస్ బారినపడితే అంతే సంగతులు అని షర్మిల పేర్కొన్నారు. నిమ్స్ విస్తరణకు కొబ్బరికాయ కొట్టిన కేసీఆర్ గత శంకుస్థాపనల సంగతేంటో చెప్పాలని నిలదీశారు. "రూ.15 వందల కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి కడతామని చెప్పారు... నగరం నాలుగు మూలలా నాలుగు పెద్దాసుపత్రులు కడతామన్నారు... ఎక్కడ ఆ ఆసుపత్రులు? కార్పొరేట్ వైద్యం ఏదీ... ఎయిమ్స్ ను మించిన ట్రీట్ మెంట్ కనపడడంలేదే" అంటూ షర్మిల ఎత్తిపొడిచారు. కొబ్బరికాయ కొట్టిన 14 నెలలైనా ఇంతవరకు పునాదిరాయి పడలేదని అన్నారు. దొర విలాసాలకు కొత్త సచివాలయం మీద పెట్టిన శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదని, కమీషన్లకు కాళేశ్వరంపై పెట్టిన దృష్టి వైద్యాభివృద్ధి మీద లేదని విమర్శించారు. కొబ్బరికాయలు, శంకుస్థాపనలు... ఇదే మీరు 10 ఏళ్లలో సాధించిన ఆరోగ్య తెలంగాణ అని షర్మిల ఎద్దేవా చేశారు. మీ మహమ్మారి పాలన అంతానికి ఇంజెక్షన్ రెడీ అయ్యింది దొరగారూ అంటూ హెచ్చరించారు.

# హైదరాబాదులో నకిలీ లేడీ కానిస్టేబుల్ అరెస్ట్

పోలీస్ కానిస్టేబుల్ నని చెప్పుకుంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మోసాలకు పాల్పడుతున్న ఓ యువతిని పోలీసులు అరెస్ట్ చేశారు. విలాస జీవితానికి అలవాటు పడిన ఆ యువతి డబ్బు కోసం నకిలీ కానిస్టేబుల్ అవతారం ఎత్తింది. తన పేరు అశ్విని అని, తాను హైదరాబాద్ పోలీస్ డిపార్ట్ మెంట్ లో ఆర్మ్ డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నానని నమ్మించేది. అందుకు తగినట్టుగా ఓ ఫేక్ ఐడీ కార్డు కూడా రూపొందించింది. లంగర్ హౌస్ కు చెందిన నాయక్ అనే వ్యక్తికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అతడి నుంచి రూ.30 వేలు వసూలు చేసింది. వారాలు గడుస్తున్నా ఉద్యోగంలో చేర్పించకపోవడంతో నాయక్ పోలీసులను ఆశ్రయించాడు. దాంతో పోలీసులు విచారణ జరపగా అమ్మడి భాగోతం బట్టబయలైంది. పోలీసు వేషంలో ఆమె పలువురిని మోసం చేసినట్టు గుర్తించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువతీయువకులే ఆమె టార్గెట్. వారి నుంచి భారీగా డబ్బు వసూలు చేసినట్టు భావిస్తున్నారు.

## దక్షిణాదిపై గురి పెట్టిన బీజేపీ.. తమిళనాడు నుంచి పోటీకి మోదీ రెడీ!

కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని బీజేపీ టార్గెట్ గా పెట్టుకుంది. లోక్ సభ ఎన్నికలకు ఇంకా ఏడాది మాత్రమే మిగిలి ఉండటంతో ఇప్పటి నుంచే అందుకు పక్కా ప్రణాళిక రచిస్తోంది. గత రెండు పర్యాయాలు ఉత్తరాదిలో హవాతో బీజేపీ అధికారం చేపట్టింది. అయితే పదేళ్ల పాలనలో సహజంగానే పెరిగే వ్యతిరేకతతో ఈసారి అక్కడ కొన్ని ఎంపీ స్థానాలను కోల్పోయే అవకాశం ఉందని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఉత్తరాదిలో కోల్పోయే ఆ స్థానాలను దక్షిణాదిలో రాబట్టుకోవాలని ఆశిస్తోంది. ఇందుకోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా రంగంలోకి దిగబోతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సిద్ధమవుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ఆయన వ్యక్తిగత ఇమేజ్ కొంచెం దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని 39 లోక్‌సభ స్థానాలకు గాను 25 స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో మోదీ ఆ రాష్ట్రం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో ఆయన వారణాసి నుంచి పోటీ చేసినప్పుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం తన మ్యాజిక్ చూపించారు. ఇప్పుడు అదే మ్యాజిక్ ను తమిళనాడులో రిపీట్ చేయాలని అనుకుంటున్నారని తెలుస్తోంది.

నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవ వేడుకలకు సింగోల్‌ను తీసుకొచ్చి అమర్చడం వెనుక ఇదే అతిపెద్ద కారణమని భావిస్తున్నారు. ఇప్పటివరకు తమిళనాడు నుంచి పోటీ చేసి ఏ ఒక్కరు కూడా ప్రధాని కాలేదు. ఇప్పుడు ఆ రికార్డును మోదీ బ్రేక్ చేయాలని చూస్తున్నారు. చాలా నెలల క్రితమే దాని ప్రణాళికాబద్ధమైన వ్యూహం రూపొందించారని సమాచారం. ఇక ఇప్పటిదాకా రాజ్యసభ ఎంపీగా ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను మదురై లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయించాలని కేంద్ర నాయకత్వం నిర్ణయించిందని తెలుస్తోంది.

## 18 తర్వాత రుతుపవనాల్లో మరింత పురోగతి

- మొదటి పేజి తరువాయి

రుతుపవనాల విస్తరణలో పెద్దగా పురోగతి కూడా లేదు. జూన్ 11 నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. జూన్ 18 తర్వాతే రుతుపవనాల్లో పురోగతి ఉంటుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. "బిపర్ జాయ్ రుతు పవనాలకు మొదట్లో సాయపడింది. తుపాను ప్రభావంతో దక్షిణార్ధ గోళం నుంచి ఉత్తరార్ధ గోళానికి పవనాలు బలపడ్డాయి. తుపాను చాలా నిదానంగా కదలడంతో రుతుపవనాల విస్తరణకు సాయంగా నిలిచింది" అని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) డైరెక్టర్ జనరల్ ఎం మహాపాత్ర తెలిపారు.

"ఇప్పుడు రుతువపనాల విస్తరణ నుంచి తుపాను ప్రభావం వేరు పడింది. జూన్ 18 వరకు తుపాను ప్రభావం రుతుపవనాలపై ప్రతికూలంగా ఉంటుంది. 18 తర్వాత రుతుపవనాల విస్తరణ బలపడుతుంది. దేశంలోని మరిన్ని ప్రాంతాలకు జూన్ 21 నాటికి రుతుపవనాలు చేరుకుంటాయి. "జూన్ చివరి నాటికి రుతుపవనాలు పుంజుకుంటాయని ఆశిస్తున్నాం. అప్పటి వరకు మధ్య, ఉత్తర భారత్ లో తగినన్ని వర్షాలు ఉండకపోవచ్చు" అని ఎర్త్ సైన్స్ శాఖ మాజీ సెక్రటరీ ఎం రాజీవన్ పేర్కొన్నారు.

"రుతువపనాల్లో ఎలాంటి పురోగతి లేదు. మూడు నాలుగు రోజుల్లో ఇవి పుంజుకోవచ్చు. 20, 21 నాటికి ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నాం. మధ్య భారత్, వాయవ్య భారత్ ప్రాంతాలకు చేరుకునేందుకు మరింత సమయం వేచి చూడక తప్పదు" అని ప్రైవేటు వాతావరణ పరిశోధనా సంస్థ స్కైమెట్ వెదర్ పేర్కొంది. జూన్ పై ఇక ఆశలు వదులుకోవాల్సిందేనని ఈ సంస్థ అభిప్రాయపడింది. జూన్ 1 నుంచి చూస్తే ఇప్పటి వరకు దక్షిణ భారత్ లో 54 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. మధ్య భారత్ లో 73 శాతం, వాయవ్య భారత్ లో 20 శాతం, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో 48 శాతం మేర లోటు కనిపిస్తోందని ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో ప్రభావం ఈ ఏడాది రుతుపవనాలపై ఉంటుందన్న అంచనాలు నిపుణుల నుంచి వ్యక్తమవుతుండగా.. సాధారణ వర్షపాతం ఉంటుందని ఐఎండీ భావిస్తోంది.

# తీరం తాకిన బిపర్‌జాయ్

- మొదటి పేజి తరువాయి

ఐఎండీ వెల్లడించింది. అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది.ప్రస్తుతం గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. తీరం దాటే సమయానికి 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తీరం దాటే ప్రాంతంలో ఉన్న దాదాపు 20 గ్రామాలకు చెందిన ప్రజలను ఇప్పటికే తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించినట్లు అధికారులు చెప్పారు. తీరం దాటిన తర్వాత తీవ్ర తుపానుగా.. ఆ తర్వాత వాయుగుండంగా బలహీనపడుతుందని తెలిపారు. దీని కారణంగా కచ్, పోర్‌బందర్, ద్వారక, జామ్ నగర్, రాజ్‌కోట్, జునాగఢ్, మోర్బీ, సౌరాష్ట్ర, ఉత్తర గుజరాత్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తీర ప్రాంతాల్లోని పలు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాల్లోకి సముద్రపు నీరు చొచ్చుకొచ్చినట్లు ఐఎండీ వెల్లడించింది. తుఫాను ప్రభావంతో అరేబియా సముద్రంలో అల్లకల్లోలం ఏర్పడింది. ద్వారక, పోర్‌బందర్, జామ్‌నగర్, మోర్బి తీర ప్రాంతాల్లో 6 మీటర్ల మేర రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలకు సముద్రపు నీరు కూడా చేరిందని తెలిపింది. తుఫాను తీవ్రత కారణంగా అధికారులు అప్రమత్తమయ్యారు. సహాయక చర్యలు చేపట్టి దాదాపు లక్షమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను తీరం దాటే పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. తుఫాను హెచ్చరికలతో దేవభూమి ద్వారకలోని ద్వారకాధీశ్ ఆలయాన్ని మూసివేశారు. దీంతో పాటు ఆయా ప్రాంతాల్లోని ఆలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఆఫీసులను తాత్కాలికంగా మూసివేశారు. మొత్తం 18 ఎన్డీఆర్ఎఫ్, 12ఎస్డీఆర్ఎఫ్ బృందాలతోపాటు రోడ్లుభవనాలశాఖకు చెందిన 115 బృందాలు, విద్యుత్‌శాఖకు చెందిన 397 బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. అవసరమైతే ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్. ఇండియన్ కోస్ట్‌గార్డ్ దళాలను కూడా రంగంలోకి దించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసి ఉంచింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగా పశ్చిమ రైల్వే ఇప్పటివరకు 76 రైళ్లను రద్దు చేసింది. గాలుల వేగం పెరగడంతో తీర ప్రాంతాల్లో 4 వేల హోర్డింగులను తొలగించినట్టు అధికారులు వెల్లడించారు. తుఫాను తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని.. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నిఖిల్ ముధోలకర్ విజ్ఞప్తి చేశారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్నామని.. ఆయా ప్రాంతాల్లోని సైనిక బలగాలను మోహరించామని తెలిపారు. బిపర్‌జాయ్ తుఫాను ఈ నెల 16న రాజస్థాన్‌పైనా ప్రభావం చూపనుందని ఐఎమ్‌డీ వెల్లడించింది. మరోవైపు తుఫాను తమ జీవనోపాధిపై ప్రభావం చూపవచ్చని నౌకల తయారీదారులు ఆందోళన చెందుతున్నారు. తీర ప్రాంతంలోనే నౌకలను తయారు చేస్తామని, 3 వేల టన్నుల బరువుండే చెక్క నౌకల తయారీకి రెండేండ్లు పడుతుందని, వాటిని ఇప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలించలేమని వారు వాపోతున్నారు.

## కేసీఆర్ పుట్టకుంటే తెలంగాణ ఉద్యమం పుట్టేది కాదు

- మొదటి పేజి తరువాయి

పడ్డది కూడా సిద్దిపేటలోనేనని, మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రం హర్ ఘర్ జల్ అని కాపీ కొట్టిందన్నారు. హరీష్ రావు నాకు బావ కాబట్టి అప్పుడప్పుడు ఎడిపిస్తానని, ప్రతి నియోజకవర్గం సిద్దిపేట లాగా అభివృద్ధి చేస్తామన్నారు. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకుని మేమందరం పని చేస్తామన్నారు. ఈ సారి హరీష్ రావుని లక్ష 50 వేల మెజార్టీ తో గెలిపించాలన్నారు మంత్రి కేటీఆర్.

# అరుణోదయ నాయకులు విమలక్క మోహన్ బైరాగి లపై ఊపా కేసు ఎత్తేయాలి.



**హైదరాబాద్ శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని అణచడానికి ప్రజా గాయని,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎ సి ఎఫ్) రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న విమలక్క పై 2010లో నక్సలైట్ ముద్ర వేసి సమైక్యాంధ్ర పాలకులు పెట్టిన కేసును తలదన్నే విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు సరికొత్తగా మావోయిస్టు ముద్ర వేసి నేడు అరుణోదయ రెండు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలుగా ఉన్న విమలక్క, తెలంగాణ అధ్యక్షుడు మోహన్ బైరాగి లపై ఊపా తో పాటు ఆయుధాల చట్టం, రాజ్యాన్ని కూల ద్రోసే కుట్ర చేశారనే 120(బి) కేసులను కూడా ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఎ సి ఎఫ్) నాయకులు తెలియజేశారు.

. మా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకుల పేర్లు పెట్టి జనం పాటల గొంతునులుమాలనే దురుద్దేశాలను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు దళం వదిలేయగ దొరికాయంటున్న డైరీలో 163 పేర్లు ఉన్నాయని క్రైమ్ నంబర్ 152/2022 అక్టోబర్లో పోలీసులు నమోదు చేసిన కేసులో అరుణోదయ నాయకులైన విమలక్క, మోహన్ బైరాగి ల పేర్లుఉన్నాయని కూడా చెప్పడం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఇందులో మహిళా నాయకురాలు వి.సంధ్య, విశ్రాంత ఆచార్యులు–హక్కుల నాయకులు హరగోపాల్ చివరికి హైకోర్టు స్పెషల్ డిసిగ్నేటెడ్ అడ్వకేట్ రఘునాథ్ పేర్లు ఉండటం చూస్తే ఇది పోలీసులు పండివార్చిన కుట్ర అని తెలిసిపోతుంది. అందుకే ఈ అక్రమ కేసులో అరుణోదయ నాయకుల పేర్లు ఎత్తేసి, ఎఫ్.ఐ.ఆర్ ను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఊపా, దేశద్రోహం (124(ఏ)) లాంటి కేసులను అమలు పరచరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

2010లో మూర్తి శ్రీనివాస్ రెడ్డి జేబులో విమలక్క పేరిట ఉన్న ఒక పత్రిక వార్త క్లిప్పింగ్ దొరికిందని ఆనాడు సమైక్యాంధ్ర పాలకులు నేటి కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీసులచే విమలక్క పై కుట్రపూరితంగా కేసు బనాయించారు. ఇప్పుడు డైరీలో పేర్లున్నాయంటూ తాడ్వాయి పోలీసులు ప్రకటిస్తున్నారు. ఈ రెండు ప్రకటనలకు మౌలికంగా తేడా లేదు. హిందుత్వ పేరిట సాగుతున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడిన ఫోరమ్ అగైన్స్ట్ ఫాసిస్ట్ హిందుత్వ ఆఫెన్స్ (ఫాఫో) కమిటీలో విమలక్క సభ్యురాలు కాదు.ఫాఫో అనేది మావోయిస్టుల సంఘమూ కాదు. హిందుత్వ ఫాసిస్టు రాజకీయాలను, ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించే డజన్ల కొలది ప్రజా సంఘాలు, సాంస్కృతిక సంఘాలు కలిసి ఏర్పడ్డ వేదిక అది. ఇప్పుడు ఆ వేదిక కూడా చురుగ్గా లేదు.

ఆ వేదిక నిర్వహించిన సభల్లో పాల్గొనడమే నేరం కాదు. ఆ మేరకు నరేంద్ర మోడీని ఫాసిస్టుగా అభివర్ణించిన బిఆర్ఎస్ నాయకులే, అదేవిధంగా వ్యతిరేకించిన వారిపై మావోయిస్టు ముద్ర వేస్తున్నారు. ఇది ఎంతో శోచనీయం.అందుకే ఈ ప్రజా పాటల గొంతులపై ఉక్కు పాదం మోపాలనే పాలకుల కుట్రలను వ్యతిరేకిస్తూ విమలక్క, మోహన్ బైరాగిలపై పెట్టిన ఈ కేసును ఎత్తివేయాలని, ఊపా చట్టాన్ని తెలంగాణలో అమలు చేయరాదని కోరుతూ ముందుకు రావాలని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, హక్కుల సంఘాల వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. తాడ్వాయి పోలీసులు విడుదల చేసిన ఎఫ్ఐఆర్ ను బేషరతుగా ఎత్తేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటీవల అక్రమంగా అరెస్టు చేసిన న్యాయ శాస్త్ర విద్యార్థి సిరిసిల్ల పోకల సాయికుమార్ పై నమోదైన తప్పుడు కేసులు ఎత్తేసి అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్సూర్,జంట నగరాల అధ్యక్షుడు పోతుల రమేష్ ప్రధాన కార్యదర్శి రాకేష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## 2023 సంవత్సరానికి గాను ఉత్తమ అవార్డులు పొందిన

- పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు
- బ్యాంకు చైర్మన్ కర్నాటి బాల సుబ్రమణ్య
- పోచంపల్లి బ్యాంకు వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్




**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి నియోజకవర్గం బోధన్ పోచంపల్లి మండలం కేంద్రంలో ఉన్నా పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కు 2023 సంవత్సరానికి గాను ఉత్తమ అవార్డులు లభించాయి. ఈ నెల 14న, 13.2%దీ% ఇన్ఫోమీడియా వారి ఆద్వర్యంలో 7వ అఖిలదభారత కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనం దేశ ఆర్థిక రాజధాని ముంబాయిలో నిర్వహించడం జరిగినది.ఈ సమ్మేళనంలో 2023 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులకు అవార్డులు ప్రధానం చేయడం జరిగినది. అవార్డుల ప్రధానోత్సవంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2 అవార్డులను గెలుపొందడం జరిగినది. ఆ అవార్డుల వివరాలు సీత శ్రీనివాస్ బెస్ట్ సీఈవో బెస్ట్ ఎన్ పి ఏ మానేజ్మెంట్ అవార్డులను బి టు బి ఇన్ఫోమీడియా ప్రతినిధుల
నుండి బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాల సుబ్రమణ్యం,
సి.ఇ.ఓ సీత శ్రీనివాస్, అందుకున్నారు. బ్యాంకు రెండు అవార్డులు గెలుచుకొనడం పట్ల బ్యాంక్ వైస్ చైర్మన్ సూరేపల్ల రమేష్, డైరెక్టర్ల సీత దామోదర్, బోగ విజయ్ కుమార్, చిక్క క్రిష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత,పిల్లలమర్రి అర్చన, రాపాటు వేణు, బిట్టు భాస్కర్, బ్యాంకు వ్యవస్థాపకులు గత పాలకవర్గాల సభ్యులు, ఖాతాదారులు,
వాటాదారులు, బ్యాంకు వివిధ శాఖల మేనేజర్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## బస్వాపూర్ లో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం



**శుభ తెలంగాణ :** పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బేగరి సంగమ్మ విష్ణయ్యా జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక నిధులు విడుదల చేశారన్నారు. గ్రామంలో చాలావరకు సిసి రోడ్లు మురికి కాలువలు పూర్తయ్యాయని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సఫాయి కార్మికులు చేస్తున్న కృషిని అభినందించారు. సఫాయి వారికి సర్టిఫికేట్ మరియు శానిటేషన్ కిట్ మరియు డ్రెస్సులు అందజేస్తూ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ చైతన్య విజయభాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ దుర్గా రెడ్డి, ఎంపీఓ శ్రీకాంత్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బర్మల రాజు, పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు,వార్డు సభ్యులు రాజు, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీలో పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీని విద్యుత్ మూడు దీపాలతో అలంకరించి పండుగ వాతావరణం తోరణాలతో అలంకరించారు ట్రాక్టర్ తో ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ చేసుకొని గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చింతపల్లి మండలం ఎంపీడీవో గారు వచ్చారు సర్పంచ్ దార్ల విశ్వనాథం ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత, పరమేష్ , వెంకటయ్య, వార్డు సభ్యులు నక్కనమోని శ్రీను, కూన యాదమ్మ , రాములు, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**శుభ తెలంగాణ :** చిలకలూరిపేట నియోజకవర్గంలోని 5 గురికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన 6లక్షల 7 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని అందచేశారు... యడ్లపాడు మండలం కొత్తపాలెం కి చెందిన ఐలాం నిరోషా కి 2 లక్షల 10,000 రూపాయలు...
చిలకలూరిపేట పట్టణం గుర్రాలచావిడికి చెందిన షేక్ నాగూర్ కి 2 లక్షల రూపాయలు...
యడ్లపాడు మండలం కారుచోళ కి చెందిన జాజుల సాంబయ్య కి 1 లక్ష రూపాయలు...

## కాంగ్రెస్ పార్టీకి ఝాన్సీ రాకతో బిఆర్ఎస్ పార్టీలో కలకలం



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం లో ఝాన్సీ రాకతో బిఆర్ఎస్ పార్టీలో కలకలం రేపుతుంది గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ కార్యకర్తల గుండెల్లో భయాందోళనకు గురవుతున్నారు, ఝాన్సీ చేసిన మంచి పనులకు గుర్తించి రాకతో మళ్లీ పాత రోజులు వచ్చాయని చేరికలకు ఆలోచనలో ఉన్నారు, తొర్రూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

## ఎస్ బీ ఈ టీ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు పిల్లలకు ఆహారం పంపిణీ.....





**నెల్లూరు జిల్లా, జూన్ 15(శుభ తెలంగాణ)** నెల్లూరు జిల్లా లోని నేషనల్ హైవే పెన్నా బ్రిడ్జి పక్కన నదిని ఆనుకొని నివసిస్తున్నటువంటి పేద ప్రజలకు వారి పిల్లలకు ఆహారం పంపిణీ చేసిన ఎస్ బీ ఈ టీ సేవా సంస్థ చైర్మన్ నవీన్ నాయక్ మరియు సాయి యాదవ్.ఈ సందర్భంగా వారు పిల్లలతో కలిసి అన్నం తింటూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి చదువు మీద అవగాహన కల్పించి వారికి చదువుకుంటే ఎన్ని ఉపయోగాలు ఉన్నాయి ఎలాంటి ఉద్యోగాలు చేయొచ్చు అని తెలియజేశారు.చదువుకునేందుకు పేదరికం అడ్డుగాఉండకూడదు అందరూ చిన్నప్పటినుంచే సహాయ గుణంతో ఎదగాలని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు జిల్లాల్లో ప్రతి గురువారం విస్తృతంగా నిర్వహిస్తామని సంస్థ చైర్మన్ ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు.

## హనుమాండ్ల ఝాన్సీ రాకతో పాలకుర్తి కాంగ్రెస్ కార్యకర్తల్లో ఫుల్ జోష్- మంగళ పెల్లి యాకయ్య

**ప్రతిఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేస్తే పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరవేయవచ్చు**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ జూన్ 15 గురువారంస్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా ఈరోజు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామిని దర్శనం చేసుకొని అనంతరం తొర్రూరు రామ ఉపేందర్ గార్డెన్ కు చేరుకొని ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం అయ్యారు, ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ కు ఆరో వార్డు చెందినకాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ, ఎర్రబెల్లి దయాకర్ రావు కు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి రాకతో భయం పుట్టిందని అన్నారు , కాంగ్రెస్ కార్యకర్తలలో ఎంతో సంతోషం ఉందని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం జెండా ఎగర వేస్తారని ఈ సందర్భంగా వారు అన్నారు, ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టు పనిచేస్తే కచ్చితంగా కర్ణాటక ఫలితాలే తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేర్చని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, తొర్రూర్ మండలం గోపలగిరి, చర్లపాలెం, గ్రామానికి చెందిన హనుమండ్ల ఝాన్సీ రాకతో తొర్రూర్ కే కాకుండా పాలకుర్తి నియోజకవర్గం సంతోషకరమైన రోజులు వచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు,గత 30 సంవత్సరాల నుండి అమెరికాలో స్థిరపడి తమ సొంత ఖర్చులతో తొర్రూర్ లో హాస్పిటల్స్ కట్టించిన ఘనత మరియు పేదలకు ఉచిత విద్య వైద్యము అందిస్తున్న మహిళగా గుర్తింపు పొందడం విశేషం, వారి సేవలు నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతోమందికి లబ్ధి...

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ ;:** ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని బి టైప్ క్వార్టర్స్ నందు నివాసం ఉండే లక్ష్మి మోకాళ్ళ నొప్పులకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థిక పరిస్థితులు బాగాలేక కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి వారి ఆపరేషనుకు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది. వారికి లక్ష రూపాయలు ఎల్ఓసి చెక్కు మంజూరు కావడంతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతుందన్నారు ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది పేద ప్రజలకు న్యాయమైన అధునాత వైద్య సేవలను పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, వినయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య స్మార్ట్ కిడ్జ్ స్కూల్ ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం(125 డివిజన్) గాజులరామారం పరిధిలోని భవానినగర్ లో చైతన్య స్మార్ట్ కిడ్జ్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్య సభ్యులు యాదగిరి.మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవిజె జేమ్స్ ,సిద్ద నోళ్ళ సంజీవ రెడ్డి ,రెహానా బేగం ,సత్యనారాయణ ,ప్రభాకర్ రావు ,వెంకట్ రెడ్డి ,సంతోష్ ,ఎండీ లాయక్ ,అజయ్ ,రహీం,ఖలీమ్ ,షఫీ ,అజీమ్ తతిదరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి తోనే గ్రామాల రూపురేఖలు మారాయి

- పల్లెలు ప్రగతికి పట్టుగొమ్మలు



**శుభ తెలంగాణ :**నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని బాబుల్గావ్ గ్రామపంచాయతి లో సర్పంచ్ గౌసోదిన్ అధ్యక్షతన నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజు పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.పల్లె ప్రగతి వేడుకల్లో భాగంగా ఉదయం గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించి.పంచాయతీ కార్యాలయం వద్ద జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం సఫాయి కార్మికులను పంచాయతీ పాలకవర్గం, అధికారులు సన్మానించి, ప్రశంసాపత్రాలను అందజేస్తారు.తదనంతరం సర్పంచ్ గౌసోదిన్ మాట్లాడుతూ పల్లె ప్రగతి తోనే గ్రామాల రూపురేఖలు మారాయి సహాయంతో గ్రామీణ ప్రాంతాల సాధికారత గ్రహించబడింది.అని మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు మునుపెన్నడూ లేని విధంగా సుందరీకరణను చేపట్టడంతో పాటు గ్రామీణ ప్రాంతాల పారిశుధ్యం, పచ్చదనం మరియు పరిశుభ్రత మెరుగుపరచబడ్డాయి.అని అన్నారు.

శిధిలమైన ఇళ్ళు, రంధ్రాలు మరియు ఇతర నిర్మాణాలను మరమ్మతు చేయమని గ్రామస్తులు ఉపయోగించని బావులను మూసివేయడం, కలుపును తొలగించడం మరియు కాలువలను శుభ్రం చేయడం మరియు రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటాలని మరియు వాటిని రక్షించాలని చెప్పారు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం, రహదారి పరిస్థితులను మెరుగుపరచడం,మొక్కలు నాటడం, చెత్తను తొలగించడం, డంపింగ్ యార్డులు మరియు శ్మశాన వాటికలను ఏర్పాటు చేయడం.జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సుగౌండ, పంచాయతీ కార్యదర్శి నాగార్జున,ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్, గ్రామ పెద్దలు తదితరులు పాలొగొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు గ్రామ పంచాయతీలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా జేండా అవిష్కరించి అనంతరం సమావేశము ఏర్పాటు చేసి సిబ్బందికి సన్మానించి బట్టలు పంపిణి చేయడము జరిగింది. గ్రామ సర్పంచి నునావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ పల్లె ప్రగతిలో అభివృద్ధి దిశగా తెలంగాణ ముందుకు పోతున్నదని ప్రతి గ్రామ గ్రామాన గ్రామపంచాయతీ సిబ్బంది తో పల్లెలన్నీ పచ్చని ప్రకృతి వనాన్ని సంతరించుకున్నదని గ్రామపంచాయతీ సిబ్బంది ఎక్కడ ఉన్నా ఆ గ్రామాలు గాని పట్టణాలు గాని ఎంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని వారు ప్రతి పనిలో ముందుండి నడిపిస్తున్నారు. మరియు గ్రామ దేవతల పండుగలు ఆ పండుగలకు కావాల్సిన పచ్చదనం పరిశుభ్రత లైటింగ్స్ మరియు ఇతర పనులకు సిబ్బంది సేవలు మన జీవితంలో చెరగని మలుపుగా తిరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ వేడుకలో గ్రామపంచాయతీ సిబ్బందిని వారికి బట్టలు పెట్టి గొప్పగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ ఎంపీటీసీ 1 కత్తి స్వామి ఎంపీటీసీ 2 నూకల రాధికా సురేందర్ కార్యదర్శి భీమా నాయక్ మరియు పాలకవర్గం వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పై అనుచిత వ్యాఖ్యలు...

**శుభ తెలంగాణ :**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మీడియా పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులు కుడితి మహేందర్ రెడ్డి... తానంచర్ల , మూలమర్రితండా, గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను ప్రజలు అడ్డుకొని నిరసన వ్యక్తం చేయడంతో ఆ దృశ్యాలను, మీడియా ప్రపంచానికి తెలియచేసింది..ఈ విషయం పై బీఆర్ఎస్ నాయకులు మరిపెడ మండలం బావోజి గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రధాన అనుచరుడు కుడితి మహేందర్ రెడ్డి, మీడియాను బెదిరించారు మా ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఊరుకోమంటేనే ఊరుకుంటున్నాము లేకుంటే ఒక్కొక్కరి అంతు చూస్తామని ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ఎవరైనా వ్యతిరేకంగా వార్త రాసే బీఆర్ఎస్ సమావేశానికి రానీయమని హెచ్చరించారు..

## ఏపీ ప్రభుత్వం దిమ్మతిరిగే ఉత్తర్వులు.. 17నుంచి పులుసు కారిపోద్ది..

**శుభ తెలంగాణ :**ంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో దిమ్మతిరిగే ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్ని ఆదేశాలు ఇచ్చినా జిల్లా కలెక్టర్లతో ఎన్ని వార్నింగులు ఇచ్చినా అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం లేదనే చాలా సీరియస్ గా తీసుకుంది. 17వ తేదీ నుంచి ప్రతీ ఉద్యోగి ఉదయం పదగంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ విధి నిర్వహణలో ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా ప్రతీనెలా 75 ప్రభుత్వశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఇలా మొత్తం వారి మాన్యువల్, బయో మెట్రిక్ అటెండెన్సు సాధారణ పరిపాలనశాఖకు పంపించాలని పేర్కొంది. ఇకపై ఉద్యోగులు విధినిర్వహణలో చేసిన విధులకు సంబంధించి మాత్రమే జీతబత్యాలు ఇచ్చేలా చర్యలు తీసుకోబుతన్నారనే వార్నింగ్ కూడా ఉత్తర్వులతో పేర్కొంది. ఇటీవలే ఐఏఎస్ అధికారులకు సైతం ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్సు అమలు చేసిన ప్రభుత్వం ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ విధుల్లో ఉండాలనే ఉత్తర్వులు ఇపుడు ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో రైళు పరిగెట్టిస్తున్నాయి.

# నందివనపర్తిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





**ఇబ్రహింపట్నం, శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి, పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరైనారు. నూతనంగా నిర్మించబడిన గ్రంథాలయం భవనం,ప్రహరీ గోడ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, భూగర్భ మురికి కాలువలు, స్మశాన వాటికలు, తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నందివనపర్తి గ్రామ ప్రధాన రోడ్డు వెడల్పుకు వివిధ అభివృద్ధి పనులకు దాదాపుగా మూడు కోట్ల పైచిలుకు నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది.దేశంలోని ఎక్కడలేని విధంగా తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు.

బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ పట్టిందన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెలు అభివృద్ధి చెందడంతో పాటు పారిశుధ్యం మెరుగుపడిందన్నారు.

పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెల రూపు రేఖలే మారిపోయాయని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో, దశాబ్ది స్వీయ పాలనలో కొత్త స్వరం పురివిప్పుకుంది. ప్రతి ఊరుకు హరితహారం, నర్సరీ, డంపింగ్ యార్డు, ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లు, వైకుంఠధామాలు, క్రీడా స్థలాలు, పల్లె దవాఖానాలు, మిషన్ భగీరథ నీళ్లు, 24 గంటల విద్యుత్ తో వెలుగుల వాకిల్లుగా తెలంగాణ పల్లెలు పటిష్ఠం అయ్యాయని, గ్రామాలు స్వయం సమృద్ధితో ఎదిగాయని, దశాబ్ది ఉత్సవం వేళ కొత్త ఉత్సాహంతో నిండాయని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ను ఏర్పాటుతోపాటు గ్రామ పంచాయతీల్లో వైకుంఠధామాలు వచ్చాయని తెలిపారు. మిషన్ భగీరథ నీటితో పల్లెటూళ్లు స్వచ్ఛమైన తాగునీటి ఆవాసాలుగా మారాయని, హైదరాబాద్ మహానగరంతోపాటు, శివారు ప్రాంతాలకూ ఈ పథకం ద్వారా తాగునీరు అందుతోందని అన్నారు.గ్రామాలను పరిశుభ్రంగా చేసుకొని, నర్సరీలను ఏర్పాటు చేసుకొని మొక్కలను పెంచి రోడ్లకు ఇరువైపూల మొక్కలు నాటి, ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున అందజేసి, పచ్చదనం పెంపొందించడం జరిగినదని అన్నారు. పల్లె ప్రగతి ద్వారా పల్లెలో వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, మరుగుదొడ్లు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట చారి, ఎంపీపీ కొప్పు సుకన్య భాష,జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య,మాజీ ఎంపీపీ ప్రస్తుత ఎంపీటీసీ వర్ధవత్ రజిత రాజు నాయక్, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య,పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,తాసిల్దార్ సుచరిత ,ఎంపీడీవో విజయలక్ష్మి,రైతు సమన్వయ మండల కమిటీ సభ్యులు కొంగళ్ళ జోగిరెడ్డి, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు బండి ఉమారాణి అలెగ్జాండర్, తెలగమల్ల అనిత రవీందర్, రాధిక శేఖర్, పావని శేఖర్, దయాకర్, కొండాపురం నాగరాజు, కారోబర్ నుకం మహేందర్,వివిధ గ్రామ వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిదులు,అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 4జీ సేవలు, జియో టవర్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం జగన్.




**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు 4జీ సేవలు, ఒకేసారి 100 జియో టవర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దీని ద్వారా 209 మారుమూల గ్రామాలకు సేవలు అందనున్నాయి. అల్లూరు సీతారామరాజు జిల్లాలో 85 టవర్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో 10 టవర్లు, అన్నమయ్య జిల్లాలో 3 టవర్లు, వైయస్సార్ జిల్లాలో 2 టవర్లను సీఎం ప్రారంభించారు. టవర్లను ఏర్పాటు చేసిన రిలయన్స్ జియో సంస్థ.. భవిష్యత్తులో 5జీ సేవలను అప్‌గ్రేడ్ చేయనుంది. కొత్తగా ప్రారంభించిన సెల్‌టవర్ల వల్ల మారుమూల ప్రాంతాలనుంచి ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ప్రజలు నేరుగా ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లోని గిరిజనులతో సీఎం జగన్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ ప్రాజెక్టు కింద కొత్తగా 2,704 ప్రాంతాల్లో టవర్ల ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం ఇప్పటికే 2,363 చోట్ల స్థలాలు ప్రభుత్వం అప్పగించింది. డిసెంబర్ నాటికి అన్ని ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

## తక్కల్లపల్లి తండా నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ



**ఇబ్రహింపట్నం,శుభ తెలంగాణ :**యాచారం మండలం తక్కలపల్లి తండా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై గ్రామ సర్పంచ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఎస్.టి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే... మాట్లాడుతూ..మండలంలోని ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టింది. పరిపాలనా సౌలభ్యంతో పాటు మారుమూల పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నూతన పంచాయతీలు ఏర్పాటు చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో పల్లెల అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందరికీ అందేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు. కేసీఆర్ పాలనలో గ్రామస్వరాజ్యం వెల్లివిరుస్తోందని, దేశ ప్రగతికి పట్టుకొమ్మలయిన పల్లెల వికాసం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాముల్ని చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టంతో రాష్ట్రంలో పల్లెల అభివృద్ధి పరుగులు పెడుతోంది అని అన్నారు. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశం ప్రగతి చెందుతుందని సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో విస్తృతంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని తెలిపారు. పల్లెల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం తలపెట్టిన పల్లెప్రగతి పరిమళిస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల కృషితో గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి అని అన్నారు. ప్రకృతివనాలు, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, మౌలిక వసతుల కల్పనతో జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తూ బీఆర్ఎస్ సర్కారు ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట చారి, ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జెడ్పీటీసీ చిన్నొళ్ళ జంగమ్మ యాదయ్య,గ్రామ సర్పంచ్ జగదీష్ నాయక్, ఉపసర్పంచ్ గోవర్ధన్, ఎమ్మార్వో సుచరిత, పిఎసిఎస్సి చైర్మన్ రాజేందర్ రెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు,ప్రజాప్రతినిధులు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దత్తసాయి సన్నిధి లో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదాన కార్యక్రమం.



**శుభ తెలంగాణ :** చిలకలూరిపేట సుబ్బయ్యతోట లో దత్తసాయి అన్నదాన సమాజము మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న దత్తసాయి సన్నిధి లో గురువారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగినాయి. అనంతరం దాతల సహకారంతో అన్న సంతర్పణ జరిగింది. అన్నదాన కార్యక్రమం నకు దాతలు సహకరించాలని సాయి సేవకులు పూసపాటి బాలాజి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు హనుమంతురావు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## 97వ రోజు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్ లో జెండా ఎగరవేసి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర చేస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటు ,కరపత్రాలను అందజేస్తూ బిజెపి , బిఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే ఎస్సి,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్ , సిహెచ్ .జీతయ్య ,బి . శంకర్ ,ఏ .మధుసూదన్ రెడ్డి,ఎండీ . అంజాద్ ,కొలన్ జీవన్ రెడ్డి,అమృతయ్య ,లక్ష్మణ్ ,రఫాత్ , ఎం ఎస్. చౌదరి ,అరవింద్ ,బి ఈ .రాజు ,కొలన్ సత్తి రెడ్డి ,ఏనుగుల సత్తి రెడ్డి,మాధవ్ రెడ్డి, వీర బాబు,మహేష్ ఎన్ ఎస్ యు ఐ లీడర్ గొంగుల నవీన్, మహిళ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com